డిగ్రీ కళాశాలకు స్థలం, నిధుల కోసం వినతి

సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్, జనవరి 31: ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉప్పల్ భగాయత్‌లో డిగ్రీ కళాశా ల కోసం 5 ఎక రాల స్థలం కేటాయిం చి, నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపర మేశ్వర్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిసి ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నూతన కోర్సులు, ల్యాబ్ సౌకర్యం కల్పించా లని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయా లని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఐటీకి కేరాఫ్ హైదరాబాద్

- ఆ ఘనత మాజీ మంత్రి కేటీఆర్‌దే..
- కాంగ్రెస్‌వి దుర్మార్గపు మాటలు
- అభివృద్ధి చేసిన కేసీఆర్‌పై దూషణలు ఘోరం
- కేసీఆర్, కేటీఆర్‌ను దూషిస్తే సహించం
- కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, వేదికపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, హాజరైన నాయకులు, కార్యకర్తలు

మేడ్చల్/శామీర్‌పేట/మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 31: మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కృషి వల్ల ఐటీకి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, బెంగళూరు నుంచి ఐటీ కంపె నీలు తెలంగాణకు తరలివచ్చాయని, కాంగ్రె స్‌వి దుర్మార్గపు మాటలని, అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను దూషిస్తున్నారని ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి మండిపడ్డారు. మేడ్చల్ నియోజకవర్గ కీసర మండల, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల కృతజ్ఞతా సభ శామీర్‌పేట మండలం ఆలియాబాద్‌లో సీఎంఆర్ కన్వెన్షన్ హాల్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధిం చుకున్న తెలంగాణ తొమ్మిదిన్నరేండ్లలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంటింటికీ తాగునీరు, వ్యవసాయానికి సాగు నీరు, 24 గంటల కరెంట్, రూ.200లు ఉన్న పింఛన్‌ను రూ.2వేలు చేశారని అన్నారు. రైతుబంధు, దళితబంధు ఎన్నో పథకాలను అమలు చేశా రన్నారు. 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకువచ్చార న్నారు. ఒకప్పుడు ఊళ్లు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉన్నాయి అని ప్రశ్నించారు. డంపింగ్ యార్డు, వైకుంఠధామాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో నేడు పల్లెలు కళక ళలాడుతున్నాయని అన్నారు. 56 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణను ఎప్పుడు ఉద్ధరించలేదని విమర్శించారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే సత్తా లేదు కానీ, కేసీఆర్‌పై అవాకులు చెవా కులు పేలుతున్నారన్నారు. బొందపెడుతాం, పాతిపెడుతాం అంటే సహించబోమన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు తమ సత్తా ఏమిటో చూపి స్తారని అన్నారు. ఎంపీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసినట్టు సైనికుల్లా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల కృషి వల్లే కలలో కూడా ఊహించని విధంగా ఒకసారి ఎంపీ, రెండు సార్లు ఎమ్మెల్యే, కేసీఆర్ దయతో మంత్రిని కూడా అయ్యాయని తెలి పారు. భారీగా నిధులు తీసుకువచ్చి, నియోజ కవర్గంతో పాటు వెనుకబడిన జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం ప్రాంతాలను అభి వృద్ధి చేశామని అన్నారు. సొంత నిధులతో ఊరూరా సీసీ రోడ్లు వేయించానని, గుళ్లు కట్టేందుకు సాయం చేశానన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే నా కుటుంబ సభ్యులని, వారి రుణం తీర్చుకునేందుకు ఎప్పుడు శ్రమిస్తాన న్నారు. ఇవే నాకు చివరి ఎన్నికలని, ఆలోగా నియోజకవర్గంగా అత్యద్భుతంగా తీర్చిదిద్దు తానని ఆయన హామీ ఇచ్చారు. గత స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలి పించుకున్నట్టుగానే ఆ సారి కూడా 90 శాతా నికిపైకి గెలిపించుకుంటానని, కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్యపడొద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియో జకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, నాయకుడు డాక్టర్ భద్రారెడ్డి, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, పార్టీ అధ్యక్షులు శ్రీధర్, తిరు పతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పం చ్‌లు, ఎంపీటీసీలు,కో-ఆప్షన్ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలం పొన్నాల గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్‌స్టాప్‌ను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూబాయి, జడ్పీటీసీ సభ్యురాలు అనిత తదితరులు పాల్గొన్నారు. – శామీర్‌పేట, జనవరి 31

పేదల హక్కుల కోసం పోరాడిన గద్దర్ చిరస్మరణీయుడు

పేదల హక్కుల కోసం పోరాడిన గద్దర్ చిరస్మరణీయుడని సతీమణి విమలగద్దర్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ అంబే ద్కర్‌నగర్‌లో గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమావేసి విమలగ ద్దర్, కార్పొరేటర్ సబితాకిశోర్‌తో కలిసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా విమలగద్దర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చేదోడుగా ఉండి వారి అభివృద్ధికి చివరి శ్వాస వరకు పోరాడారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో అణగారిన హక్కుల సాధన నాయకుడు సీఎల్ యాదగిరి, అనిల్ కిశోర్, అక్సర్, శంకర్, చిట్టిబాబు, యాద య్య, రాజయ్య, రామ్‌రెడ్డి, డప్పు ఆనంద్, రాము, స్వామి, వెంకటయ్య, బాబు, రాజు, రాంచందర్, ప్రభాకర్, శ్రీనివాస్, ఫాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి, జనవరి 31

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన బీఆర్ఎస్ నేతలు

శామీర్‌పేట్ మండలంలోని సీఎంఆర్ పిస్తాహౌజ్‌లో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కీసర మండలం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు తర లివెళ్లారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలి శారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుధా కర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్ ముదిరాజ్, నారాయణ, వెంకట్రాంరెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.

– కీసర, జనవరి 31

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST., AT: KUSHAIGUDA

I. A. No. 05 of 2024
IN
O. S. No: 750 of 2009

Between:
Singireddy Anji Reddy. ..Petitioner/Plaintiff
And
Pujala Mahesh Babu, & others.
Respondents/Defendants/ Proposed Defendant Nos.79 to 81

To,
(79) Smt.Singireddy Padma Reddy, W/o.Late Sri. S.Venkat Reddy, aged about 50 years, Occ: Housewife, (80) S.Aarthi Reddy, D/o.Late Sri. S.Venkat Reddy, aged about 27 years, Occ: Employee, (81) S.Sindhu Reddy, D/o. Late Sri. S.Venkat Reddy,aged about 25 years, Occ: Employee, All are R/o.H.No.1-10-12/2, Opp. Bus Stop, Kushaiguda, ECIL Post, Hyderbad-500062.
... Respondents/Defendants/Proposed Defendant Nos.79 to 81

Whereas the petitioner has filed the above I.A. to condone the delay of (2177) days was occurred in filing the petition to set aside the abatement and to bring the LRs of deceased defendant No.12 in the above suit, in which the Hon'ble Court was passed orders to serve substitute service of Notices to the Proposed Defendant Nos.79, 80, 81, in the above petition. Hence you are here by directed to be present before the Court on 14.02.2024, at 10.30 A.M., either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

(BY ORDER OF THE COURT)
M/s. S.PRASHANTH KUMAR,
KOMATI REDDY; ANJI REDDY ADVOCATES,
Off: Room No.26, First Floor, Sri Rama Towers, Tilak Road, Abids, Hyd. Phone No:9542875129.

జీపీ పాలకవర్గానికి ఎమ్మెల్యే సన్మానం

కీసర మండలం గోధుమకుంట పంచాయతీ పాలకవర్గం గడవు ముగియడంతో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డితో పాటు పాలకవర్గాన్ని బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి పాలకవర్గం చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడారు.

– కీసర, జనవరి31

విద్యార్థికి మేయర్ అభినందనలు

బెంగుళూరులో గతనెల 27, 28వ తేదీల్లో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో రెండు విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పతకాలను సాధించిన కమలానగర్‌కు చెందిన మోహిత్ కుమార్‌ను బుధవారం పీర్జాదిగూడ కార్పొ రేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ లోకే శ్‌కు విద్యార్థి తల్లిదండ్రులకు అభినందించారు. – పీర్జాదిగూడ, జనవరి31

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విభాగాల ప్రభుత్వ సలహాదారు డిగా నియమితులైన మాజీమంత్రి షబ్బీర్ అలీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు.

– కాప్రా, జనవరి 31

యువతి అదృశ్యం

నేరేడ్‌మెట్, జనవరి 31: యువతి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి. సందీప్ కుమార్ కథనం ప్రకారం.. నేరే డ్‌మెట్ సంతోష్ కాల నీ, ఆర్కేపురంలో నివాసం ఉంటున్న ఆర్.హేమలత (24) గతనెల 20న ఇంటి నుంచి ఎవ రికి చెప్పకుండా బయటికి వెళ్లింది. ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించ లేదు. బుధవారం కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశా రు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు.

పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి

రూ.8 కోట్లతో గ్రామంలో అభివృద్ధి చేశాం..

మేడ్చల్ రూరల్, జనవరి31: గడిచిన ఐదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని డబిల్‌పూర్ సర్పంచ్ గీతాబాగ్యారెడ్డి అన్నారు. డబిల్‌పూర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో వారిని ఎంపీపీ రజితరాజ మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఐదేండ్లలో సుమారు రూ.8 కో ట్ల నిధులతో గ్రామాన్ని వార్డు సభ్యుల సహ కారంతో అన్ని విధాల అభివృద్ధి చేశామన్నా రు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనా రాయణ, ఎంపీటీసీ హేమలత, మాజీ సర్పం చ్ మల్లారెడ్డి, నాయకులు బాగ్యారెడ్డి, అశోక్, రాజుముల్లేశ్, శ్రీరాంరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న రెవెన్యూ,పోలీసు అధికారులు

పౌరహక్కులపై అవగాహన సదస్సు

కాప్రా, జనవరి 31:పౌరహక్కుల దినోత్స వాన్ని పురస్కరించుకొని కాప్రాడివిజన్ గాంధీ నగర్ కమ్యూనిటీహాల్‌లో డిప్యూటీ తహసీ ల్దార్ కే.రాధిక ఆధ్వర్యంలో అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహ క్కులపై కాప్రా మండల అధికారులు శ్రీలక్ష్మి, ఎన్.గోపాల్, కుషాయిగూడ ఏఎస్ఐ అశోక్ రెడ్డి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జవాన్ దశరథ్, ఎస్ఎఫ్ఏ మంజుల, ఆరోగ్యసిబ్బంది తో పాటు గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.మహేశ్, ఎం.భిక్షపతి, నర్సింగరావు, శివ రామకృష్ణ, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో పాల్గొన్న ఎస్జీటీలు

శామీర్‌పేట, జనవరి 31: తమ సమస్య లు పరిష్కరించాలని ఎస్జీటీ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. బుధవారం ఉమ్మడి శామీ ర్‌పేట మండల ఎస్జీటీ ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో తూంకుంట ప్రాథమిక పాఠశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఏ ఏరి యర్స్, పీఆర్‌సీ ఏరియర్స్, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయా లని, పీఆర్‌సీలో ఎస్ఏ-ఎస్జీటీల వేతన స్కేల్ వ్యత్యాసం తగ్గించాలని, ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు రద్దు, ఎస్జీటీల జీత భత్యాల బిల్లులు, సెలవుల మంజూరు ఎంఈవో లేదా కాంప్లెక్స్ హెచ్ఎంకి ఎవరికో ఒకరికి ఉండాలని, పాఠ శాలల్లో కార్మికులను నియమించాలని, బదిలీ, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని, పాఠశాలలకు ఒక పీఎస్ హెచ్ఎం ఇవ్వాలని, సీపీఎస్ రద్దు, ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని తీర్మానించారు. కార్యక్రమంలో రవీంద్రచారి, సంజీవ, సత్యం, రాజు, హరిశంకర్, వివిధ సంస్థల మండల బాధ్యులు తిరుమలేశ్, మహేశ్, కుమార్, మైఖేల్ రెడ్డి, రాజ్‌కుమార్, రమేశ్, మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు.

నేరేడ్‌మెట్ సీఐగా సందీప్ కుమార్

నేరేడ్‌మెట్, జనవరి 31: నేరేడ్‌మె ట్ సీఐగా పి.సందీప్ కుమార్ బుధవా రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ శివకుమార్‌ను హైద రాబాద్ రేంజ్‌కి బదిలీ కావడంతో ఆ స్థానంలో కంట్రోల్ రూంనుంచి సందీ ప్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలే కుండా పనిచేస్తామన్నారు. సీఐకి ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీనివాస్, సిబ్బంది అభి నందనలు తెలిపారు. అనంతరం డీసీ పీ పి.పద్మజారెడ్డి, ఏసీపీని సీఐ సందీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

రేపు కీసర మండల సర్వసభ్య సమావేశం

కీసర, జనవరి 31: కీసర మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 2న మండల పరిషత్ సర్వసభ్య సమావే శాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గ్యామా తెలిపారు. శుక్రవారం ఉద యం 11గంటలకు ఎంపీపీ ఇందిరల క్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీ సీలు, అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాల ని ఆయన కోరారు.

మహిళ అదృశ్యం



మాధురి(ఫైల్)

జవహర్‌నగర్, జనవరి 31: మహి ళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... కాప్రా మండలం జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్‌లో కటకం మాధురి, భర్త వేణుకుమార్, ఇద్దరు కుమారులతో కలిసి నివాసముం టుంది. ఈనెల 18న కటకం మాధురి (30) పిల్లలను ట్యూషన్‌కు పంపించి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో మాధురి ఆచూకీ కోసం వెతికినా సమా చారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు

వీఎస్‌టీకాలనీలో పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 31: కాలనీల సమగ్రాభివృ ద్ధికి చర్యలు చేపట్టామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివి జన్ వీఎస్‌టీకాలనీ మురుగునీటి సమస్య పరి ష్కారానికి రూ.10 లక్షల నిధులతో చేపట్ట నున్న పైపులైన్ పనులను బుధవారం కార్పొరే టర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటూ ప్రజాసంక్షేమానికి నిరంతరం శ్రమిస్తామన్నారు. తాగునీటి, మురుగునీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కా ర్యక్రమంలో జలమండలి డీజీఎం సతీశ్, మేనే జర్ సతీశ్, నేతలు సాయిజెన్ శేఖర్, విఠల్, ముత్యంరెడ్డి, బుచ్చన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కాప్రా: కాప్రా డివిజన్ కార్పెంటర్స్ అసోసి యేషన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండ ర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సైనిక్‌పురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల బృందం అధ్యక్షులు రాజు చారి, ప్రధాన కార్యదర్శి నర సింహమూర్తి, కోశాధికారి సద్గురు చారి, అసో సియేషన్ వ్యవస్థాపకులు వెంకటాచారి, గౌర వాధ్యక్షులు భార్గవచారి నరసింహాచారి, సల హాదారుడు గగన్‌కుమార్ పాల్గొన్నారు.

లీగల్ సెల్ కన్సల్టెన్సీ ఏర్పాటుకు కృషి

మల్కాజిగిరి, జనవరి 31: ప్రజలకు లీగల్ సెల్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరిలో లీగల్ సెల్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు అడ్వకేట్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేదలకు న్యాయపరమైన కేసుల్లో అడ్వకేట్లు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లాయర్లు శ్రీధర్, శ్రీనాథ్ రెడ్డి, దినేశ్, సుముఖ, మాధవి, రాధ, ప్రసన్న, డైస్సీ, లక్ష్మి, మాధ వి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న లాయర్లు

పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ కోతలు

కాప్రా, జనవరి 31: కాప్రా డివిజన్ సైనిక్ పురి సబ్‌స్టేషన్ 11కేవీ శ్రీరాంనగర్, రుక్మిణి పురం ఫీడర్ల పరిధిలోని గాంధీనగర్, ఆదిత్యా నగర్, శ్రీరాంనగర్, లక్ష్మీ ఎంక్లేవ్, శ్రీనివాస్‌న గర్, అరుళ్‌కాలనీ, లక్ష్మీపురం కాలనీల్లో గురు వారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, శాలివాహన ఎంక్లేవ్, సాదనవి హార్ ఫీడర్లు, జనప్రియ అవుట్ డోర్ టౌన్ షిప్ ఫీడర్ల పరిధిలోని ఎల్లారెడ్డిగూడ, శాలివాహన ఎంక్లేవ్, కాప్రా తహసీల్ కార్యాలయం, ఎస్‌టీ కాలనీ, సాదనవిహార్ కాలనీ, ప్రథమపురి, గ్రీన్‌పార్క్ కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటలవరకు, కుషాయిగూడ పరిధిలోఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ నరేందర్ తెలిపారు.

అంకిరెడ్డిపల్లి ఫీడర్ పరిధిలో..

కీసర: అంకిరెడ్డిపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అంకిరెడ్డిపల్లి, తాతా దవా ఖాన, కేజీఎఫ్ మెయిన్‌రోడ్డులో,అంకిరెడ్డిపల్లి, కీసర 33బై11కేవీ పరధిలో మధ్యా హ్నం 2నుంచి సాయంత్రం 4గంటల వరకు కీసర పరిసర ప్రాంతంలోని వ్యవసాయ పొలాలు, రైస్‌మిల్లులకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

పీబీ కాలనీ 11కేవీ ఫీడర్ పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పీబీ కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గురు వారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పీబీ కాలనీ, వినా యక్ నగర్ బ్లాక్-2 విద్యుత్ సరఫరా ఉండ దు. కృపానంద 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యా హ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంట ల వరకు ఆనంద్‌బాగ్ వెస్ట్, అష్ట బుజ టెంపుల్ పక్కలో, ఏడీఆర్ దవాఖాన పక్కన, కృపా నంద కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సర ఫరా ఉండదని ఏఈ తెలిపారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో

మేడ్చల్: గుండ్లపోచంపల్లిలోని 33కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు గుండ్లపోచంపల్లి, మైస మ్మగూడ,వైబర్‌హుడ్ విల్లాస్, అపెరల్ పార్కు, అపర్ణ, గోల్డెన్ లీఫ్, అయోధ్య క్రాస్ రోడ్డు, లక్ష్మినగర్, ఖాజాగూడ, మాణిక్యరెడ్డి నగర్ ప్రాంతాల్లోని గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వాడలో విద్యుత్ కోత విధిస్తున్నామన్నారు.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు 1) శ్రీమతి అనీస్ బేగం, భర్త: లేట్ మీర్జా ముకరం అలీ బేగ్, 2) శ్రీమతి మాసూమ అలీ బేగ్, 3) మీర్జా ఫిరోజ్ అలీ బేగ్ & 4) మీర్జా నజాఫ్ అలీ బేగ్, ముకరం అలీ బేగ్ & ఇద్దరు ఇతరులు (లేట్ మీర్జా బెహరం అలీ బేగ్ న్యాయవారసులు) యొక్క న్యాయవారసులైన శ్రీమతి అజీజా బేగం, భర్త: లేట్ మీర్జా ముకరం అలీ బేగ్, శ్రీమతి ఫాతిమా ఖాన్‌తో కలుపుకుని సగం వాటాదారులు శ్రీమతి షాజహాన్ బేగం, భర్త: లేట్ మీర్జా మునావర్ అలీ బేగ్ మరియు ఇతరులు లేట్ మీర్జా మునావర్ అలీ బేగ్ న్యాయవారసులు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, చెంగిచర్ల గ్రామం వద్దగల సర్వే నెం. 132, 133, 140, 141 & 142లో ఎ. 76.31 గుంటల విస్తీర్ణంగల వ్యవసాయ భూములకు సగం వాటా మరియు ఉమ్మడి యజమానులుగా ఉన్నారు. సదరు భూములు రంగ రాజారాం, రంగ వెంకటేశ్వర్ మరియు ఇతరుల భౌతిక స్వాధీనంలో ఉన్నాయి. నా క్లయింట్లు మరియు ఇతరులు సదరు భూములపై టైటిల్ క్లెయిమ్ చేస్తున్నారు మరియు వివాదం న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్నది.

లేట్ మీర్జా బెహరం అలీ బేగ్ న్యాయవారసులు మరియు లేట్ మీర్జా మునావర్ అలీ బేగ్ న్యాయవారసులు ఎ. 31.20 గుంటల విస్తీర్ణం కొరకు రంగ శ్రీనివాస్ గౌడ్, రంగ రాజారాం, రంగ వెంకటేశ్వర్ మరియు వారి కుటుంబ సభ్యులతో సర్వదా వివాదాలు పరిష్కరించుకున్నారు మరియు టైటిల్, పట్టా అనుమతిస్తూ మరియు అఫిడవిట్‌కు అనుబంధంగా గల ప్లాన్‌లో వారి స్వాధీనతను స్పష్టంగా చూపుతూ 08-08-2008న ప్రభుత్వం సమక్షంలో రివిజన్ కేస్‌లో రాజీ అఫిడవిట్ ఫైల్ చేశారని తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, విభజన తరువాత, లేట్ మీర్జా బెహరం అలీ బేగ్ యొక్క LRs మరియు లేట్ మీర్జా మునావర్ అలీ బేగ్ యొక్క LRs మధ్య ఎ. 45.11 గుంటల మిగిలిన భూములు శ్రీమతి అజీజా బేగం మరియు శ్రీమతి ఫాతిమా ఖాన్ మరియు లేట్ మీర్జా బెహరం అలీ బేగ్ యొక్క ఇతర న్యాయవారసులతోసహా నా క్లయింట్లు R.శ్రీనివాస్ గౌడ్‌కు తమ వాటాకు వచ్చిన ఎ. 22.26 గుంటల విస్తీర్ణం భూమిపైగల జీవనాధార హక్కులు/క్లెయిమ్‌లను విక్రయించారు మరియు మొత్తం అమ్మకం ప్రతిఫలం స్వీకరించిన తరువాత నా క్లయింట్లు & ఇతరులు ఎప్పటికప్పుడు అనేక డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు. అదేవిధంగా, లేట్ మీర్జా మునావర్ అలీ బేగ్ న్యాయవారసులు R.శ్రీనివాస్ గౌడ్‌కు తమ వాటాకు వచ్చిన ఎ. 22.25 గుంటలపై తమ జీవనాధార హక్కులను విక్రయించారు. అందువల్ల, R.శ్రీనివాస్ గౌడ్ మాత్రమే ఎ. 45.11 గుంటల విస్తీర్ణపు భూమితో వ్యవహరించు అధికారంగల వ్యక్తి మరియు నా క్లయింట్లు & ఇతరులు ఎటువంటి క్లెయిమ్‌లు/హక్కులు కలిగి ఉండలేదు మరియు దానిని గౌరవనీయ న్యాయస్థానాలకు, రెవెన్యూ శాఖలకు మరియు పోలీస్ శాఖ వారికి తెలియజేయడమైనది.

శ్రీమతి ఫాతిమా ఖాన్, భర్త: శ్రీ తాహ అహ్మద్ ఖాన్ పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండి మరియు పై డాక్యుమెంట్లు/ప